
Regd No. N. 45 / M 3813

వెల ఒక అణా



డాకాయిలో దిగుటకై పేగాలు విఫలయత్నము

జిబ్రాల్టరుపై ఫ్రెంచివిమానాల దాడులు

ప్రతి సోమ, గురు వారములందు వెలువడు జాతీయ పత్రిక

సంపుటము ౧౪ హైద్రాబాదు-దక్కన్ శా. శ. ౧౮౬౨ విక్రమ-సం॥ భాద్రపద శు॥౨ (౨౮-౧౨-౧౩౪౯ఫ.) గురువారము సంచిక ౬౩

జర్మనీపై రష్యా అనుమానమా?

సిరియాకు ఇటలీ బెదరింపు

ఫ్రెంచివారిదగు సిరియాలో నిట్టిపోలీలో ఇటాలియ నౌకల నుంచుకొననీయవలెననియు, దోడెకనీస్ దీవులలో సిరియాలోని ఫ్రెంచి విమానాలన్నిటిని తెచ్చి యుద్ధసమాప్తివరకు ఉంచవలెననియు, సిరియాలోను లెబనానులోను రెండువిమానాశ్రయములను తమకీయవలెననియు సిరియాలోని ఫ్రెంచి సేనలనన్నిటిని పంపించివేయవలెననియు, ఇటలీవారు సిరియాలోని ఫ్రెంచి అధికారులను కోరినారు. ఫ్రెంచివిమానాలను రోడ్సులోనుంచుటలేదని ఫ్రెంచిఅధికారులు జవాబిచ్చినారు. సిరియాఆక్రమణకై యిటలీ యత్నించవచ్చునను భయముతో సిరియాలో జాగ్రత్తపడుచున్నారు.

బ్రిటనుపై జర్మనీ దాడులు

బ్రిటనుపైకి ప్రతిరోజును జర్మనువిమానాలు పోయి అక్కడక్కడ బాంబులు వేయుచునే యున్నవి. బ్రిటిషువారుకొన్ని సమయములలో వాటిని లండనునగరముచేరకముందే క్రిందనుండి ఫిరంగులుకొట్టియు,పోరాటము విమానముల ఎదుర్కొనియు తరిమివేయుచుండుటగలదు. ప్రేలుడుబాంబులేగాక చిచ్చుబాంబులుగూడ వేయబడుచున్నది. కొన్ని చోట్లలో యిండ్లుకూలుటయు, ఆస్తులనష్టము, జననష్టము కలుగుచున్నది.

రష్యాకు రిబ్బెన్‌ట్రాఫ్ వయనాము

త్రిమూర్తులఒడంబడికపై రష్యా సంతకముకూడనా?

సెప్టెంబరు ౨౭వ తేదినుండి ౨౮వ తేదివరకు వచ్చినవార్తలలో జపాను, జర్మని, ఇటలీలకు కుదిరిన ౧౦ఏండ్లఒడంబడికనుగూర్చిన విమర్శలు ఎక్కువగా నున్నవి.

ఈ ఒడంబడికపై జర్మని విదేశాంగమంత్రి హెర్ వాన్ రిబ్బెన్‌ట్రాఫ్ గారును, ఇటలీ విదేశాంగమంత్రి కౌంట్ సియానోగారును బర్లినులో జపానురాయబారియగు కురుసుగారును సంతకములు చేసినతర్వాత చిన్న ఉపన్యాసములు చేసిరి. ప్రపంచరాజ్యములలోకెల్ల బలవత్తమములైన మూడురాజ్యముల పరస్పరము సేనలనిచ్చి సహాయము చేసికొనుటకు ఒడంబడిక...

మన్న దేశాలు ... యుద్ధములో ...

ఒడంబడిక షరతులలో ఇప్పుడు యుద్ధముచేయుచున్న దేశాలు గాక మరేదైన ఒడంబడిక చేరి కొన్నరాజ్యాలలో దేనిపైకిగాని గండెత్తవచ్చు. ... తక్కువరాజ్యాలవారుగానీ సహాయము చేయవలెననియున్నది. ...

సంస్థానములలో ప్రజా ప్రభుత్వము

ప్రజాప్రభుత్వము ననుభవించుచున్న

ఔంధు సంస్థానము

దేశోద్ధారక గ్రంథమాల

మైసూరు. మహాత్ముల సంభాషణ

గాంధిజీకోరిక నిరాకరణ

త్వరలో కాంగ్రెసు కార్యవర్గసమావేశము

రెండుసార్లు సంభాషణ జరిగినమ్మట, ఆ సంభాషణఫలితమును తెల్పుచు, కాంగ్రెసుకోరిన వాక్స్వాతంత్ర్యము నొసంగి యుద్ధప్రయత్ననిరోధంకలిగించుట భారతదేశమునకే శ్రేయస్కరంకాదని మైసూరుగారు గాంధి మహాత్మునకు తెలియజేసిరి.

... సైనికులు మందుగుండు కర్మాగారము లందలి పనివారలను పనులుమానవలెనని కోరుటకు గాని వీలులేదు. అట్టినియమములుండిన ఇండియాలో చాలదనియు, ఇండియాలో పరిస్థితులు నేరనియు, కావున ఇండియాలో యుద్ధమునకు పూర్తిగా ప్రతికూలురైనవారును, ఇండియాయు ...

గాంధిగారి జవాబు

ఇత్తెహాదుల్ ముసల్మీను సభ

హైదరాబాదు (దక్కన్) అక్టోబరు [illegible]

౧ అక్టోబరునాడు హైదరాబాదు నగరములో రాజమహల్ టాకీసులో అబుల్ హసన్ సయ్యదుఅలీగారి అధ్యక్షతతో ఇత్తెహాదువారి సభజరిగెను. నవాబు బహద్దుర్ యారుజంగుగారు సభ ప్రారంభముజేసిరి. నవాబు హసన్ యార్ జంగ్ గారు అహ్వానసంఘాధ్యక్షోపన్యాసము గావించిరి. తర్వాత సభ్యులందరునునిలబడి ప్రభువుగారియెడ తమభక్తి విశ్వాసములను వెల్లడించుచు తీర్మానములను గావించిరి. నవాబు బహద్దుర్ యారు జంగు ఇట్లుపన్యసించెను. ఇత్తెహాదుసంఘము మనలో జాగృతికలిగించినది. జిల్లాలో శాఖలు ఏర్పడినవి. ఇస్లాంమతముయొక్క మతజీవనమును యీసభ్యులందరుబాగుగా అవలంబించవలసినది. ఇప్పుడుజరుగుచున్న యుద్ధము ప్రపంచమంతయు వ్యాపించుచున్నది. హిందుస్థానముపైనగూడ దాని ప్రభావముపడనున్నది. ఇంగ్లీషువారు ఓడిన మనకుకష్టములుగలుగును. వారుగెల్చిన మనముగెల్చినట్లే. ఆసఫియా రాజ్యము ఇంగ్లీషు రాజ్యమునకు సంపూర్ణముగా సహాయముచేయుచున్నది. ఇత్తెహాదుల్ వారు తమకోరికను ప్రధానమంత్రికి ఇదివరకే తెల్పుకొనియున్నారు. హైదరాబాదులో యుద్ధసామాగ్రిని సిద్ధముచేయవలెను. సైన్యమునువృద్ధిచేయవలెను. భూపాల్ సంస్థానమువారు దీనిని గుర్తించియే అరబ్బులను సైన్యములో భర్తిచేయుచున్నారు. హైదరాబాదువారు ప్రాచీనకాలమునుండి యేష్యాఖండములో మనజాతులనుండి సిపాయిలను సైన్యములో చేర్చుకొన్నారు. అందుచేతనే అరబ్బులున్న గుహాము ఇచ్చుటకనబడుచున్నారు. భూపాల్ లో చేసినవిధముగా హైదరాబాదులో అరబ్బులను సైన్యములో భర్తిచేసినవారిని నిగ్రహించుటకష్టమనిదూరదృష్టిలేని మనఅధికారులు అనుకొనుచున్నారు. ఈపులులనువశమందుంచుకొనుట కష్టమనితలచుచున్నారు. అరబ్బులపైన అరబ్బుఅధికారులుండరో లేనున్నారో వీరిపైనగూడ స్వజాతీయులను నిగ్రహించుటకు యేర్పాటుచేసినయెడల యేమియు ఇబ్బందియుండదు.

ముందుహిందూస్థానమునకు డొమినియన్ స్థానము ఇవ్వబడునని బ్రిటిషువారు ప్రకటించినారు. అప్పుడు హైదరాబాదుయొక్క స్థానమేది? ఇదివరలో హైదరాబాదు రాజ్యమునుండి ఇంగ్లీషువారికి ఇవ్వబడిన రాజ్యములు తిర్గిరావలెను. మన స్నేహితులైన అంగ్లీషువారికి కొన్ని ఇలాకాలు ఇనాములుగాను, జాగీర్లుగాను ఇవ్వబడియుండెను. అవివాపసురావను బరారుపట్టా గాయిన్చియుంటెను. బిరారుపైన హైదరాబాదు రాజ్యాధికారము (సావరినిటీ) ఇంగ్లీషువారు ఒప్పుకున్నారు. ముందుఇండియాలో రానున్న మార్పులనుబట్టి ఈ పట్టా మనకువాపసు రావలసియుండును. ఇదివట్టి కోరికగాదు, ఇదిమాహక్కుగావున, విచారించబడుచున్నది. బయటిప్రాంతములలోని కొందరు మనహక్కులను ప్రతిఘటించవచ్చును. ప్రతిఘటనయు విజయమునకుమార్గము. మన రాష్ట్రములో ముఖ్యాతిముఖ్యమైన జాగీర్ దారి సంఘము ఇత్తెహాదువారి తీర్మానమునుబలపరచినది. అసఫ్జాహీ వంశదీపమునకై ఇనుల్లన [illegible] సిద్ధముగానున్నవారియొక్క అభిప్రాయమును ప్రత్యేకముగా విచారించవలసిన అవసరములేదు. జాగీరుదారులేగాక ఇతరసంఘములుకూడ మాహక్కులను బలపరచుచు అభిప్రాయమిచ్చినారు. హిందునాయకులు తమ సంస్థలుఏపక్షమునుండి అచంచల రాజభక్తి విశ్వాసమును పెద్దపెద్దమాటలతో ఉత్సాహస్వరములతో తీర్మానము లంచేసియుండిరి

హైదరాబాదుప్రభుత్వం యుద్ధసహాయం

హైదరాబాదు, అక్టోబరు [illegible]

మరొకసారి హైదరాబాదు ప్రభుత్వం యుద్ధసహాయంచేసియున్నది. ఆదేమన నిజాంసైన్యములో సైనికుల మెకానిక్కులను ఎక్కువచేసి యుద్ధానికి సిద్ధముచేయుచున్నది. ఇందుకై ప్రతినెలకు [illegible] రూపాయిల వ్యయమంగీకరింపబడినది. ఈవిధంగా [illegible] వ్యయంచేయబడును. [illegible] మంది [illegible] ను శిక్షణచేయుచున్నారు.

శ్రీమదుభయ వేదాన్తవర్ధిని సంస్కృత పాఠశాల, సీతారాంబాగు, హైదరాబాదు దక్కను.

పైపాఠశాల వార్షికోత్సవము విక్రమ అశ్వీజ శు॥ [illegible]॥ మంగళవారము —అక్టోబరు [illegible] సాయంకాలము [illegible] నిముషములకు హైదరాబాదునగరము సీతారాంబాగులో శ్రీ [illegible] వెంకటరామారెడ్డి ఓ. బి. ఇ. గారి అధ్యక్షతలో జరుపబడును. విద్వాంసులు నాయకులును ఉపన్యాసములిత్తురు. అందరును సకాలమునకు దయచేయ ప్రార్థితులు.

కోరిక:

పాఠశాలకమిటీవారిచే ఇంకను నూతనవిద్యార్థులను [illegible] చేర్చుటకు అవకాశము కల్గించినారు. విద్యాసక్తిగలవారలు [illegible] వరకుగూడ దరఖాస్తును పంపి మాయొద్దనుండి తెలుసుకొనగలరు.

నివేదకులు

లక్ష్మీనివాస్ రాంలాల్ గనేరివాలా,

గొబ్బూరు తిరుమల నరసింహాచార్యులు

కార్యదర్శి

బోధన్ యుద్ధసహాయము

హైదరాబాదు(దక్కన్) అక్టోబరు [illegible]

బోధన్ తాలూకా యుద్ధ [illegible] కమిటీవారు [illegible] రూ॥ వసూలుచేసి లండనులో నష్టపడిన జనుల సహాయార్థమై ఆద్రవ్యాన్ని అనుగ్రహించియున్నారు.

[illegible] వాటినిపరీక్షించుసమయమిప్పుడువచ్చినది. [illegible] గారు శుద్ధముగాయున్నదా, కల్తీగానున్నదా ఇప్పుడుపరీక్ష చేయుదురు. అసలుయేది నకిలీయేది అనుసంగతిఇప్పుడు తెలుసుకొనవచ్చును. [illegible] హిందుస్థాన రాజ్యాంగములో హైదరాబాదు రాజ్యముసంపూర్ణస్వాతంత్ర్యము కలిగియుండవలెనని [illegible] యెవ్వరున్నా జోక్యము కలిగించుకొనగూడదని అభిప్రాయమిచ్చియున్నారు. రాష్ట్రములోని రాజ్యాంగ [illegible] వ్యవస్థల చర్చను లేవదీయకుండా, [illegible] యుంచి, [illegible] యెత్తకుండా మాదగ్గరికి వచ్చినట్లయితేమేము వారిని అభినందించగలము. [illegible]

ఆలంపూరుతాలూకా

అమీనువిచారణ

ఇదివరలో మాతాలూకా అమీనుగారినిగురించి రైతులు అధికారులకు ఫిర్యాదులు చేసికొనినట్లును అందుపైజిల్లాపోలీసు మొహతమీం [illegible] గారు విచారణకువచ్చినట్లు తెలిపియుంటిని, అమీనుగారు స్థానబలంతో [illegible] రైతులు ధైర్యంచేసి ఆతనికి వ్యతిరేకంగా సాక్ష్యమిచ్చుటకు [illegible] ప్రబలులైనరెడ్లు వారికి అంతరంగికమిత్రులు. ఈ విచారణలో పాల్గొనుమాత్రమే అమీనుకనుకూలంగా సాక్ష్యమిచ్చువారట. అమీనుగారు స్వస్థానంలోఉండినను రైతులలో ప్రముఖులైనవారేకాక మాలమాదుగులు, హిందువులు, ముసల్మానులు, కోమట్లు, రెడ్లు, నానాజాతులవారు [illegible] గ్రామాలవారు అలంపూరుకుపోయి అమీను లంచాలు విశేషంగా తీసుకొనినట్లును మరియింకా ఇట్టికార్యాలు చేసినట్లును మొదలు ధారాళముగా చెప్పుచున్నారని తెలియుచున్నది.

అమీనుఅదృష్టం

[illegible] ఒకపక్క విచారణజరుగుచుండగా ఇంకొకప్రక్క "నిన్ను సర్కిల్ పదవిలోనే పైకిపంపుటకు ఏర్పాటుచేయుచున్నాము, పట్నంవచ్చి పోవలసినది" ఏవో ఆజ్ఞ వచ్చినదనిన్నీ నన్నేమిచేయగలరనిన్నీ అమీనుఅనుచుంటూ [illegible] పట్నంవెళ్ళినాడనిన్నీ యిక్కడజనులు [illegible] చున్నారు. అందుచేత ఇంకను మొరలు చెప్పుకొనదలచినవారు భయోత్పాతంచేత నాను [illegible] [illegible]

మూలశంక

"ఒకయోగివలన ప్రసాదింపబడిన దివ్యౌషధము"

రక్తస్రావమున్నను, లేకున్నను, పాతదిగాని, క్రొత్తగారాని, లోపలిదిగాని, బయటికుండనీ ఎట్టిపరిస్థితిలో యున్నను,

అర్షమరా

ఒకపర్యాయమువాడినంతనే అద్భుతమైనగుణమిచ్చును. బాధ దురద, మంట, రక్తస్రావము వెంటనే ఆగిపోవును. మూడురోజులలో ఎట్టి కష్టపరిస్థితిలోనున్నను నయమగును. భగంద్రములుగూడనయమగును. లక్షలమంది ఇదివరకుపయోగించి గుణమునుపొందినారు. నయముకానిచో సొమ్ము వాపసుయివ్వబడును. రు2/-

ఆరోగ్యసదన్

దుర్గాదేవిస్ట్రీట్—బొంబాయి 4.

కరీంనగరం జిల్లాలోని పైరుపంటల, రైతుల దుస్థితి

కరీంనగరం, అబాను ౨౧

ఈసంవత్సరముగూడా రైతులకు ఘోరదుస్థితి తప్పినదికాదు. వర్షాకాల మారంభములోనే అనగా రోహిణికార్తె ఆదిలో నొకవర్షము దాదాపు జిల్లా మొత్తముపై కురిసెను. తరువాతఆదే కార్తె చివర మరొకవర్షము సామాన్యముగా కురిసెను, ఆదిమొదలు సుమారు నొకమాసము వర్షములేకపోయెను. విత్తినధాన్యములు చాలావరకు మొలవకుండెను. కొన్ని మొలచినవి. ఎండవేడిమికి మాడిపోయెను.

ఇట్లు వర్షాకాల మారంభములోనే రైతులు విత్తనములచే కష్టించే మేత, తిండి, తెనికొలములో నష్టపడిరి. తర్వాత ఆరుద్రకార్తె చివరకు కొన్ని వర్షములు కురియుటచే మళ్ళీవిత్తనములు విత్తుట ఆరంభించిరి. ఈయూరి మొలచినవి మొలచినట్లు మిడత, బొంతపురుగు, మేయుచుండెను. పిదా గతసంవత్సరమురీతి వర్షలోపమునితలంచి రైతులు అధిక శ్రద్ధ చేయుటకు పునాసనేద్యమే చాలభాగము చేసిరి.

పునర్వసుకార్తె మధ్యనుండి వర్షములు ముసురుగా ప్రారంభించి దాదాపు మాసమువరకు సాగసాగించి పునాసపైరులను పూర్తిగా వనికిరాకుండచేసినదియెను. కాని చెరువుకుంటలలో మాత్రము కొన్ని తాలూకాలలో అనగా (౧) మహబూబాదు (౨)పర్కాల (౩)మహాదేవపురము (౪)సుల్తానాబాదులో చాలవరకు నీళ్ళు వచ్చెను, మిగత (౧)కరీంనగరం (౨)సిరిసిల్లా (౩) జగిత్యాల తాలూకాలలో చాలతక్కువగా చెరువు కుంటలకు నీరువచ్చెను. చాల వెనుక చెరువులలో నీరువచ్చుటచే అవిపైరులకు క్రిమికీటకములు నానాతెగుళ్ల మొదలైనబాధలుండునని ఎరిగికూడా బీదరైతులు ఆతురతతో "గతసంవత్సరము కరువు, వర్షములేమిచే వరిపంటలకై ఇప్పుడైన సేద్యముజేసి బ్రతుకుదుమను ఆశతో తిన తిండికేలేకుండినను విత్తనపుధాన్యము సాహుకార్లవద్ద కూడ దొరక్యమైనదిలేక రెట్టింపుధరలకు ఇతరచోటుల నుండి దిగుమతిజేసికొని సేద్యముజేసిరి. కానికష్టములొచ్చినగారావను సామెతననుసరించి పాపమా బీదరైతుల కష్టనష్టములు నివారించుటకై వరిపైరులకుగూడ తలంచినట్లె క్రిమికీటకములు తెగుళ్లు తగిలి చాల నష్టపరచుచున్నవి.

ప్రభుత్వమువారు జిల్లా మొత్తముపైన కరువు అయినను సూచనలులేవని కొందరుబీదలకు ... సహాయము దాదాపు మూడు మాసములనుండి నిలిపివేసినారు. కరవుశాఖను పూర్తిగా ఎత్తివేసినారు. దీనికికారణమరయ నేను కొందరు కరవుశాఖ ఉద్యోగులతో "ఇప్పుడే పైరులుపేయు మంచి పంటలురాకముందే కరవుశాఖను ఎత్తివేయుట మరియుబీదలకు. వికలాంగులకు, దిక్కులేని వృద్ధులకు. సహాయముచేయుట నిలిపివేయుటకు కారణమేమనియడిగితిని, వారు దీనికి బదులుగా వర్షాకాలమగుటచే బీదలు వ్యవసాయమునకు సంబంధించిన కూలినాలి జేసికొని బ్రతుకుదురని తలంచి ప్రభుత్వమువారు ఎత్తివేసినారని తెల్పిరి. కాని వృద్ధులు, వికలాంగులు, తిండిలేక నిర్బలులై అస్తిపంజరములతో నున్న బీదలెట్లు కూలిజేయుదురని ప్రశ్నింప నిరుత్తరులైరి.

నేనుమా చినంతవరకు ఈజిల్లా అన్ని తాలూకాల రైతుల, పైరులదుస్థితి దాదాపు నొకవిధముగానున్నది. ఇట్టిస్థితిలో ప్రభుత్వమువారు రైతు లదుస్థితినిబాపుటకై తగుశ్రద్ధవహించి గతసంవత్సరము వగమునకాయుండా వసూలుచేయుట పూర్తిగా ఆపివేసి ఈసంవత్సరము గూడ పునాసఖరీఫు గిరిచి తగినమాఫీలుయివ్వటమే యుక్తమనితోచుచున్నది. లేనియెడల రైతులపై చాల ఘోరపరిస్థితులు వాటిల్లును.

పశ్చేళ్లను అధికారులు గౌరవముగా పలుచుట

బహుమాన ప్రదానసందర్భములో అవ్వల్ తాలూకుదారివ్యాఖ్యానము

(స్వవి.)

ఖమ్మంమెట్టు, అబాను ౨౧

"యుద్ధమునకు సహాయమా చేయకూడదను ప్రభోనపత్రికలు, కాలీపోస్టరులను అంటించిన వారిని. పోలీసువారు కనుగొనలేనివారిని జిల్ఫచె న్నపోలీసుపటేలు, మాలీపటేలు వారిద్దరు పట్టుకొనియున్నందున వారలకు ౨౦-౧-౨-౪౯ తేదీన ౧౫ గ్రామముల పటేలుపట్వారీలను పిలిపించి వారలయెదుట సాయంత్రం ౬౹ గంటల సమయమున అవ్వల్ తాలూకదారుగారు. మొహమెదీమాగారు, తదితర డివిజన్ హోదేదార్లందరు మునాఫర్ బంగాళాలో కమిటీచేసి పైన ఉదహరించబడిన మాలీపోలీసుపటేలుకు చెరినూరు రూపాయీలబహుమానముగా ఇచ్చి వీరలను మెచ్చుకొని, ప్రభుత్వమునకు సహాయము యేవిధముగా చేయవలయునో అటులనే చేసినారనియు, అందరును ఈరీతుగనే చేయవలయునని చెప్పి, సాయంకాలం 8 గంటలకు సభ సమాప్తిచేసిరి. ఆసమయమున జిల్లచెర్వు మాలీపటేలు. కనగలపాటి పిచ్చయ్యగారు, పట్వారీలకు "బహాదు" అనివ్రాయుటయు మాని చేయుంచవలయుననియు అది చాలా అవినీతికరమైన పదమనియు, అవ్వల్ తాలూకాదారుగారితో చెప్పిరి. వారుదానివిషయమై ఆజ్ఞయిస్తామనియు ఆటులవ్రాయకూడదనియు డివిజన్ హోదేదార్లమందర సెలవిచ్చిరి.

౨౧-౧-౨-౪౯ తేదీన బ్రాహ్మణవీధిలో ఆడపిల్లలబడిని, ఉర్దూఆడపిల్లలబడిలో కలిపివారనియు, పెద్దపంతులమ్మగారు సెలవిచ్చిరి ఇది చాలాఅన్యాయము బాలికలు ఈ రూబడికి ఈ వీధినుంచివెళ్లుటకు చాలకష్టతరము. చిన్నచిన్నపిల్లలు, తెలుగుచదువుకొను పిల్లలనుమాన్పి ఇప్పుడు ఉర్దూచెప్పుకొనుటయు బ్రాహ్మణులవీధినుంచి ఉర్దూపిల్లలబడికి వచ్చుట చాలకష్టతరమనియు ప్రజలందరికి చాలా ఆందోళనగాయున్నది తెనుగుబాలికలబడిలో నాల్గవక్లాసువరకుయుండెను. ౫౦ మందిపిల్లలు వచ్చుచుండిరికాని ప్రస్తుతము అటువంటి పరిస్థితి యుండ నేరదు.

గుర్రము మొగముగల శిశువు

జనగామ, సెప్టంబరులో

ఇది జనగామ తాలూకాలోని పెదమదూరులో ఒక దాసరియువతికి హయగ్రీవస్వరూపమైన (అశ్వము) మొగముశిశువు జన్మించెను. ఆశిశువుకు ఆశ్వమువలెనే వాలు మరియు మూతిముక్కు యుండెనట కాని మరుసటిదినమే మరణించెనట.

పిల్లి ఫలాహారం

జనగామ తాలూకాలోచేరిన కడవెండిగ్రామములో ఒక గొల్లవారి ఇంటిలో మాసమురెండు క్రింద రెనెలల పిల్లవానిని తొట్లెలోపరుండబెట్టి తల్లిదండ్రులు బయటికివెళ్లిరి. మరల ఇంటికివెళ్లి చూచేవరకు పిల్లి నోటితో వృషణాలను కొంతభాగమును తెర్పించెను. వెంటనే ఆస్పత్రికి చేర్చిరి. పిల్లవాడు బ్రతికియున్నాడట.

ఆర్యసమాజ కార్యకర్తల ఎన్నికలు

ఖమ్మం, అబాను ౨౨

నేను ఆర్యసమాజం ఖమ్మంమెట్టు కార్యకర్తల ఎన్నికలు ఈక్రిందివిధముగా సమాజమునకు నేకమనమైన అకలితో జరుపబడెను

౧ అధ్యక్షుడు. శ్రీ రామనారాయణ గుప్తేదారు, ౨ ఉపాధ్యక్షుడు శ్రీ నర్సింగ్ ప్రసాదు, ౩ మంత్రి కొమరగిరి నారాయణరావు, ౪ ఉపమంత్రి శ్రీ బి ఆర్ రంగారెడ్డి, ౫ కోశాధ్యక్షుడు శ్రీ మిట్టపల్లి నర్సింహం, ౬ గ్రంథపాలకుడు శ్రీ ఉపేందర్, శ్రీ కామేశ్వరరావు గార్లు.

ఇట్లు

కొమరగిరి నారాయణరావు

మంత్రిఆర్యసమాజము

బ్రాహ్మణపల్లిలో సనాతన పక్షప్రచారము

మిరమనాము భాద్రపద బ॥౧౨

ఈగ్రామములో సనాతనప్రచారము సమావేశము జరుగుటలేదుగాక కొమ్మెర కోదండరాం రెడ్డిగారు ఆధ్యక్షత వహించిరని ని భాద్రపద బ౧ గురువారంనాటి గోలకొండపత్రికయందు మాసంతకములతో ప్రకటించియుండిరి, యేమోవ్రాసిన కాగితము తెచ్చి యేమీచెప్పకయే మాచేసంతకములు తీసుకొనిరి. అందువల్లమేము పొరపాటుచే నైవిషయమునుగ్రహించక సంతకములుచేసితిమని శ్రీ సనాతనసభవారికేగాక పాఠక మహాశయులకును మాపొరపాటుని రుజువుచేస్తూ మనవిచేయుచున్నాము.

ఇట్లు ద॥ యలమంచి రామచంద్రయ్య సౌ హోత్రుడు పెన్కీరాజు, ద॥ కొపర్తి రామయ్య జాగీరు, ద॥ మాడిశెట్టి కన్కయ్య, తా॥ వర్కి బ్రాహ్మణపల్లి.

ఈ యట్టి సంగతి నాయెదుట జరిగినది నిశ్చయము

రాంచంద్రారెడ్డి, మొ॥ కో.

గోలకొండపత్రిక

విక్రమనామసం॥ర ఆశ్వీయుజ శు॥ ౨

గురువారము

వతన్ దారులు

పటేలు పట్వారీలు పూర్వకాలము లో గొప్ప దేశసేవ చేసినట్టివారు- ఈరాష్ట్రములో ౭౦ ఏండ్లకు పూర్వముజనులు భూములను సరిగా సేద్యము చేయకుండిరి- ధాన్యము ధరలు తక్కువుండెను. సేద్యము గిట్టుబాటు కాకుండెను. అందుచేత గ్రామాలు వృద్ధికాకుండెను- ఆకాలములో పటేలుపట్వారీలు క్రొత్త క్రొత్త గ్రామాలను నెలకొల్పి చెరువులు కుంటలు కట్టించి రైతులను ప్రోగుచేసి వ్యవసాయశాఖా వృద్ధికితోడ్పడియుండిరి- పైగా పూర్వము భూమిపన్నులను గుత్తేదారుల ద్వారా వసూలుచేయుచుండిరి. ఆగుత్తేదారులు వతన్ దారులపై ఆధార పడియుండిరి. ఇట్టి కారణాలచేత వీరిప్రాముఖ్యత ఏర్పడెను-

ఆయితే ఇంత, తక్కువజీతము ఇచ్చుచుండినను వీరికెందు కీవృత్తిపై ఇంతపట్టుదలయని ప్రశ్నింప వచ్చును- దానికి కారణమేమన వీరిపెద్దలు సంపాదించిన దానిని పోగొట్టకూడదను నొక భ్రమవీరికి మెండు- రెండవదివారదే గ్రామాలలోనుండుటచేత తమ సేద్యపుపనులలో కొంతసౌలభ్యము కలుగుచుండును. మూడవది తమకు గ్రామాలలో గౌరవమర్యాదలుండునను భావన. అధికారతృష్ణ యు కొంతకారణమైయున్నది. అధికారముపై వాంఛలేనివారు మనకు అరుదుగా కనపడుదురు- కొంత కొంత అల్పలాభాలుకూడా యీ అధికారాలలో లేకపోలేదు. గ్రామాధికారులలో చాలా మంది సమయమునొద్ది రైతులనుండి లంచాలరూపాననో వెట్టిరూపాననో యేదో విధముగా కొంత లాభమును పొందుచుందురు అవియు రైతులలో విద్యావ్యాపకమగుకొలదియు, ప్రజాసేవకులు ప్రచారాలు చేయుకొలదియు, క్రమక్రమంగా తగ్గిపోవుచున్నవి- మాల్గుజారీ ఖానూనులో అవసరమగుమార్పులుచేసి పటేలుపట్వారీల దోపిళ్లు యుప్పటికన్నను తగ్గిపోగలవు- సాధారణముగా పటేలుపట్వారీలకు ఈ క్రింది విషయములలో రైతులనుండి పైకమునులాగుటకు అవకాశాలు లభించును [illegible] నక్షాలు, పహణీలు, పన్నులవసూళ్ళు సమయము [illegible] పట్టాదారులు చనిపోయినప్పుడు విరాసతుసమయము, బంచరాయి, పహణీలు, [illegible] సమయములు, భూములపై వివాదాలు, [illegible] ఇండియాలో భూములమ్ముకొనునప్పుడు రిజిస్ట్రేషన్ కచ్చేరిలోనే పట్టామార్పు [illegible] [illegible] [illegible] గ్రామములో [illegible] [illegible] ఇట్టి [illegible] డియాలో ప్రతిగ్రామంలోని [illegible] [illegible]

వెములతో, సర్వేనంబర్లతో, ఎకరాకెంత పన్నియ్యవలెనో ఆవివరాలతో అచ్చువేసిన పుస్తకాలు లభించును గ్రామభూముల నకళ్లు సులభముగా లభించును. మనరాష్ట్రములో ఈపద్ధతి యింకను అంతటను ప్రవేశపెట్టలేదు. పట్టాదారు చనిపోయిన వెంటనే బ్రిటిషిండియాలో గ్రామాధికారులు తహసీలుకు తెలుపుకొందురు. వెంటనే పట్టామార్పు జరుగును, దానికై పట్టాదారులకు ప్రత్యేక కృషి అవసరంలేదు ఈ రాష్ట్రములో వీటికికూడా చిక్కులున్నవి- బ్రిటిషుఇండియాలో నీటిపన్ను కలదు- దానివలన గిర్దావర్ల ఆటలుసాగవు- ఈరాష్ట్రములో గిర్దావర్లచేతిలో పటేలు పట్వారీలున్న ఈవతన్ దారుల చేతులలో రైతులున్నయిరుకుకొని యుందురు- ఇట్టి విషయాలన్నింటిలో భూమ్యాదాయ శాఖాశాసనములో అవసరమగు మార్పులు ఎన్నడోచేయవలసియుండెను- బ్రిటిషిండియాలో ముఖ్యముగా మద్రాసు బొంబాయి రాజధానులలో ఏపద్ధతులున్నవో అట్టివి మన [illegible] అవసరమగునంతవరకు లాభమున్నంతవరకు, వర్తింపజేయుటముఖ్యము. ఈవిధముగాపటేలుపట్వారీలనుండి రైతులకు చెరుపుచేయు అవకాశాలు తీసివేయవలెనేకాని వారినే అమాంతముగా తీసివేయంశి అని ఇత్తెహాదున్న, ఉస్మానియా గ్రాజుయేటు సంఘము వారున్నా సాధక బాధకాలు తెలియక తీర్మానాలు తీర్మానాలు చేసివేసినంతనే దేశానికి క్షేమము కలుగనేరదు ఈతీర్మానాలలోని చిత్రమేమన తీర్మానంచేయు వారిలో నూటికి [illegible] మంది రైతులస్థితిగతులేవో విచారించుకొను శ్రమకలిగించుకొన్నవారుకారు. రైతుల అభివృద్ధికై తమద్రవ్యాన్ని, కాలాన్ని కించిత్తుగూడా అర్పించనట్టివారుకారు. ఎవరైతే రైతులకొరకై శ్రమింపరో [illegible] వారికి రైతులపక్షాన నిమిత్తముకోకాని అనిమిత్తముగా కాని మాట్లాడుటకు అధికారములేదు వారితీర్మానాలకు విలువకూడా లేదు.

[illegible] పటేలుపట్వారీలను [illegible] సంబంధించిన [illegible] [illegible] చేయుచున్నారు- [illegible] కడపటి వారికే ఉద్యోగాలిచ్చుచున్నారు- [illegible] [illegible] [illegible] [illegible]

బహదర్ యార్ జంగుగారికి ఎ. కాళేశ్వరరావుగారి హెచ్చరిక

మధ్యయుగంలోనుంచి నిద్రలేవండి

శ్రీ కాళేశ్వరరావుగారు (మాజీ ప్రధానపార్లమెంటరీ కార్యదర్శి) ఈనెల ౨౮ తారీఖున నందిగామలో తాలూకా కాంగ్రెసు కమిటీయాజమాన్యంక్రింద జరిగిన బహిరంగసభలో ఉపన్యసిస్తూ, ఇట్లు అన్నారు,—

"పాకిస్థాన్ ఆందోళన ఆంధ్రదేశంలో మాడా ప్రజాశాంతిని చెడగొట్టుతున్నది నైజాంసంస్థానములో ఒక గొప్పజాగీర్దారుగాను ఒక ముస్లింసంస్థ అధిపతిగాను వున్నట్టి నవాబుయార్ జంగ్ బహదూరుగారు ఇటీవలనే ఆంధ్రజిల్లాలలో సంచారంచేసి ముస్లింసభలలో ఉపన్యాసాలిచ్చి హిందూస్థానంలో ఒక స్వతంత్ర్యముస్లింరాజ్యాన్ని స్థాపించాలనీ, ముస్లింవిజ్ఞానాన్ని మతాన్ని, ఉర్దూభాషను వ్యాపింపజేయ్యాలనీ కోర్కె ప్రకటించారు నైజాంసంస్థానం అలాంటి రాజ్యంగావుండాలనీ దానిని బలమైన, శక్తివంతమైన రాజ్యంగా చెయ్యడానికి ఉత్తరసర్కారులను, ఉత్తరమండలాలను, బీరారును, నైజాం సంస్థానానికి [illegible] యిచ్చివెయ్యాలనీ నవాబ్ యార్ జంగు గారువాదాన్ని లేవదీశారు నైజాంసంస్థానంలో హిందువులు అత్యధిక సంఖ్యాకులుగా వున్నప్పటికిని ముస్లిములు నూటికి ౧౦వంతు మాత్రమే వున్నప్పటికీ సంస్థానపతి ముసల్మానుకనుక యీసంస్థానాన్ని స్వతంత్ర ముస్లింరాజ్యంగా చెయ్యాలని వాదిస్తున్నారు వాయవ్య, ఈశాన్య భారతదేశములో ముస్లిములు అధికసంఖ్యాకులుగా వున్నారు, కనుక అక్కడ స్వతంత్ర ముస్లింరాజ్యాలను స్థాపించాలంటున్నారు ముస్లిములుకాని వారిని ఇస్లాంమతంలో కలిపివెయ్యడానికి ప్రయత్నిస్తున్నవారిలో నవాబుయార్ జంగుగారు ప్రాముఖ్యంగావున్నారు- ఇందువల్ల ఆర్యసమాజికలను ఉద్రేకంపుట్టింది, ఇస్లాంమతములో కలిపివెయ్యబడినవారిని తిరిగి [illegible] ంమూమతంలోనికి కలిపివెయ్యడానికి ఆర్యసమాజికులు ప్రయత్నించారు దీనికిఫలితంగాసంస్థానంలో హిందూముస్లిం కొట్లాటలు జరిగినవి నవాబుయార్ జంగుగారు ఖాక్సారుఉద్యమంలోను, పాకిస్థాన్ ఉద్యమములోను, ప్రాముఖ్యంగా పాల్గొంటున్నవారు మధ్యయుగంనాటి భావాలు మనస్సుకు నాటుకున్న ముస్లిం ఇంపీరియలిస్టు ఆయన ఈఇరవైయో శతాబ్దంలో రాజకీయంగా మేల్కొన్న రెండుకోట్లమంది ప్రజలను పశువులలాగా ఒక రాజ్యంనుండి ఇంకో రాజ్యానికి యిష్టంలేక దా

మార్చడం అసాధ్యమైన కోర్కెంటూ నవాబుసాహెబుగారు గ్రహిస్తారని నేను కోరుతున్నాను అంతేకాకుండా ఒకప్రజాస్వామిక రాజ్యం నుండి, ప్రజాస్వామిక అధికారాలేవిన్నీ వాక్స్వతంత్ర్యము గాని, రచనాస్వాతంత్ర్యము గాని పత్రికాస్వాతంత్ర్యం గాని, ప్రధాన పౌరహక్కులు గాని ఏమీకూడాలేనట్టి నైజాం సంస్థానం లాంటి ఒక మధ్యయుగ నిరంకుశ రాజ్యంక్రింది కి ప్రజ మారడానికి ఎంతమాత్రం ఒప్పుకోరు హిందువులుగాని, లేక ముస్లిములుగాని, లేక నిక్కులుగాని, లేక యింకే యితరమతస్థులుగాని, రాజులుగాను నవాబులుగాను, మతగురువులుగాను, అధికారాలుచెలాయించిన రోజులు గడచిపోయినవని నవాబుసాహెబు గ్రహించాలి.

ప్రజాస్వామికోద్యమాలు బాగా నాటుకున్నట్టి తెలుగుజిల్లాల ప్రజలను నైజాంపరిపాలనక్రిందికి నిర్బంధిస్తేమట్టుకు, నైజాంసంస్థానం యావత్తు అందులో జాగీరులు, సంస్థానాలు అన్నీకూడా త్వరలోనే అంతరించిపోతాయనీ, ఆవిధంగానే త్వరలోనే స్వతంత్ర భారతదేశంలో ఒక ప్రజాస్వామిక రాష్ట్రంగా మారిపోతుందనీ నేను నవాబుసాహెబు గారికి హెచ్చరిక చేస్తున్నాను. ప్రస్తుత ప్రపంచ మహాసంగ్రామంలో తమతమదేశాల స్వాతంత్ర్యాన్ని కాపాడడంకోసం తమ ప్రాణాలను అర్పిస్తున్న లక్షలకొలది ప్రజలబూడిదలనుండి లేకనూతన ప్రజాస్వామిక ప్రపంచ వ్యవస్థ ఉదయిస్తుందనీ, నాజీజం ఇంపీరియలిజం ఆరిక, సాంఘిక నియంతృత్వముపూర్తిగా అంతరించిపోతాయనీ, ఏషియాఖండములో ప్రతిదేశమూ, హిందూముస్లిం బౌద్ధప్రదేశాలన్నీ ప్రజాస్వామిక స్వాతంత్ర్యాన్ని పొందుతాయనీ, నేను నిశ్చయంగా చెప్పుతున్నాను నవాబ్ యార్ జంగ్ గారు తమ హృదయంలోనుండి ఆ భావాలను విడిచిపెట్టాలనీ నేను కోరుతున్నాను అలాంటి ఆలోచనలు తెలుగుజిల్లాలలో నూటికి ఆరోవంతు సంఖ్యగా వున్న ముస్లిములలో వ్యర్థపుఆశలు పుట్టించడమున్నూ, ౧౦౦ కి ౯౦వంతు సంఖ్యగావున్న హిందువులలో ద్వేషాన్ని పుట్టించడమున్నూ, అవిధంగా ఉభయసంఘాలమధ్య సోదరభావాన్ని చెడగొట్టడమున్నూ, తప్ప అంతకంటె ప్రయోజనం వుండదు

(ఆంధ్ర ప్రభ)

జిబ్రాల్టరుపైకి జర్మనీదాడి?

జర్మనీవారు బ్రిటనుపై దాడులలో ఇంకను జయముపొందలేనందువల్ల స్పైయినుమీదుగా సేనలనుపంపించి జిబ్రాల్టరును బ్రిటిషువారినుండి పట్టుకొని మధ్యధరాసముద్రంలో బ్రిటిషు [illegible] [illegible] చేయవచ్చునని [illegible] ప్రభుత్వమువారు జర్మనీతో [illegible] సంధి చేసికొనుటకు నిరాకరించుచుండుటచే జర్మనులు ఇప్పుడు ఆక్రమించక వదలియున్న ఫ్రాన్సుదేశభాగమునుకూడ ఆక్రమించవచ్చునని యు ఒకవార్త వచ్చినది

నౌకాపమూత్రాలు

"[illegible]"అను బ్రిటిషుస్టీమరు సెప్టెంబరు [illegible] జలాంతర్గామిచే సముద్రంలో [illegible] అట్లాంటిక్ సముద్రంలో [illegible] ముంచివేసినారు

ములో వాటివాక్కులను కొంచెపరుచునట్టి శాసనముచెయవలెను- కప్పుడు గుమాస్తాలను పెట్టుకూడదను సిద్ధాంతము మరీ విపరీతముగానున్నది బ్రిటిషుఇండియాలో సహితము వతన్ దారుల హక్కులను బాగుకోలేదు మన రాష్ట్రములోను [illegible] - వతన్ దారుల పద్ధతము లో [illegible] గా శాసనములందే అవసరమగు మార్పులుచేయవలెను [illegible] సమూలముగా అంతమొందించుటకు సలహా దుమ్మదేశముతో [illegible] కనుచున్నది

జర్మనీపై బ్రిటిషు విమానాల దాడులు

జర్మనీపైనను, జర్మనీ ఆక్రమించియున్న దేశాలపైనను బ్రిటిషువిమానాలు ప్రతిరోజు రాత్రి [illegible] ప్రాముఖ్యముగల వాటిపై బాంబులువేయుచునేయున్నవి సెప్టెంబరు [illegible] తేదులలో రాత్రిల్లో ఇంగ్లీషువిమానాలు నాలుగింటిని కూల్చివేసారు జర్మనులకు, విమానాశ్రయాలపై బాంబులువేయబడెను [illegible] [illegible] [illegible] బాంబులువేయబడెను [illegible] [illegible] బ్రిటిషువిమానాలు [illegible] యుద్ధనౌకలపైనను విమానాశ్రయాలపైనను బాంబులువేయబడెను

పెద్దతుపాకుల ప్రయోగము

[illegible] ఫ్రెంచిసముద్రతీరంనుండి [illegible] పెద్దతుపాకులు [illegible] బ్రిటిషువారు [illegible] తమ పెద్దతుపాకులను ఫ్రెంచి సముద్రతీరముపైకి [illegible] ఇట్లే జరిగెను

హైదరాబాదు బజారు ధరలు

తేది ౨౪-౧౦-౪౦

పల్లా ౧కి ౧౨౦ సేర్లుతూకము. సేరుఅన్నీ హాలీసి.

వస్తువు	పల్లా ౧కి ధర రూ	అ	పై
కిచడీసాంబర్లు	౧౯	౭	౦
సంబర్లు	౨౦	౦	౦
ఢిల్లీభోగాలు	౧౭	౧౨	౦
రాంసాగర్లు	౧౯	౬	౦
నాసర్గాం	౧౯	౭	౦
ఆర్కాటి	౧౭	౭	౦
కోసామణి	౧౪	౧౨	౦
బుడుములు	౧౫	౦	౦
దేశావరి	౧౫	౭	౦
గోధుములు	౧౪	౪	౦
జన్నీ	౧౭	౭	౦
బక్షుకరి	౧౪	౪	౦
పోటియా	౧౪	౦	౦
ఎర్రగోధుములు	౧౩	౬	౦
జొన్నలు	౯	౪	౦
తెల్లజొన్నలు	౯	౪	౦
పచ్చజొన్నలు	౮	౪	౦
మడికట్టుజొన్నలు	౮	౭	౦
శనగలు	౧౩	౧౨	౦
కందులు	౯ ౦ ౦ నుంచి		
	౧౧ ౦ ౦ వరకు		
మినుములు	౧౨	౪	౦
ఉలవలు	౧౨	౬	౦
సజ్జలు	౮	౭	౦
కుసుములు	౮	౪	౦
పప్పు			
శెనగపప్పు	౧౪	౭	౦
కంది ,,	౧౫	౦	౦
నీరిశెనగ ,,	౧౯	౦	౦
ఉలవ ,,	౧౩	౧౨	౦
మినప ,,	౧౭	౦	౦
పెసర ,,	౧౭	౭	౦
బెల్లము	౧౨	౪	౦
ఉప్పు	౧౨	౦	౦
ఉల్లిగడ్డ	౩	౪	౦
తెల్లగడ్డ	౧౨ నుంచి ౨౦ వరకు		
చక్కెర మణుగు (౪౦ సే)			
జావా ,, ,,	౧౪	౦	౦
బొంబాయి ,, ,,	౧౩	౧౪	౦
మద్రాసు ,, ,,	౧౩	౧౫	౦
నిజామాబాదు ,, ,,	౧౩	౧౨	౦
ఎర్రచక్కెర ,, పల్ల	౧౬	౨	౦
దర్శించక్కెర (౪౦ సే)	౧౬	౧౨	౦
ఎల్లిగడ్డ ,౧౨ సే	౩	౧౨	౦
అల్లం ,, ,,	౨	౪	౦
మణుగు ౧౨ సే			
కొబ్బెరనూనె	౪	౭	౦
కుసుమనూనె ,,	౩	౪	౦
నువ్వులనూనె ,,	౩	౧౨	౦
వేరుశెనగనూనె ,,	౨	౧౪	౦
పుంటినూనె ,,			
కిరోసిన్ (గ్యాస్),, డబ్బా ౧కి			
నెయ్యి దమాటాకు ౪౦ సే			
బిదరునెయ్యి ,, ,,	౯౨	౦	౦
తెలంగాణా ,, ,,	౪౦	౦	౦
వనస్పతి డబ్బా ౧కి ౧౧	౨		౦
బంగారము తు ౧కి	౫౦	౭	౦
వెండి ౧౦౦ తు	౬౭	౦	౦
తు ౧కి	౦	౦	౬
[illegible]	[illegible]	౪	౦
హారికెం			
హాలికసమార్లు	౧౬	౧౨	౬
కల్లాకుల హాలీసు	౧౬	౧౨	౬
[illegible]	౧౧	౪	౦
వేరుశెనగ	—	౪	౦
బుడ్డలు పల్లా ౧కి	౭	౪	౦
పప్పు పల్లా ౧కి	౧౨	౦	౦

గమనిక. —

౧ [illegible] సరియైనవిగా తెలుపు [illegible] ఆయినను ఏక్షైనపొరపాట్లుండి [illegible] వారు బాధ్యులుకారు

౨ [illegible] వ్యాపారపు పేట [illegible] వర్తకులు తమకు కావలయుల ప్రకటనలు మాపత్రికలో వేసికొనిన వారి [illegible]

బాల్కను వ్యవహారాలు

బాల్కను దేశాలలో రష్యా ప్రభుత్వమువారు రహస్యంగా జర్మనీ, ఇటలీల అక్రమాధికారమునకు విరుద్ధమైన ప్రచారము చేయుచున్నట్లు ఒక వార్త వచ్చినది కాని రష్యా విదేశాంగమంత్రి మొలటోవు గారు ప్రతిసారి జర్మనీతో రష్యాకు [illegible] యున్నదని చెప్పుచుండగా యిపుడు వచ్చిన వార్త ఎట్లు నమ్మదగినదో తెలియుటలేదు. బల్గేరియాలో అమితముగా సంచారము చేయుచున్న జర్మనుల వల్ల ఆదేశము జర్మను సామ్రాజ్యంలో కలిసిపోయే విలిపట్టవచ్చునని ప్రబోధించు కరపత్రములు అపరిమితముగా బల్గేరియా దేశంలో కనబడుచున్నవి ఈపత్రములను కమ్యూనిస్టులు అచ్చుకొట్టించి పంచుచున్నారు ఇదంతయు రష్యా ప్రభుత్వమువారి ప్రోత్సాహమువల్లనే [illegible] వార్తలో ఊహించ దినది.

గ్రీసుపై ఇటలీ వ్యతిరేక ప్రచారము

మరల ఇటలీలో పత్రికలయందు గ్రీసు ప్రభుత్వమువారు ఆల్బేనియాలో దేశభక్తులను హత్యలు చేయించుచున్నట్లు దుష్ప్రచారము ప్రారంభించబడినది

రుమేనియా

రుమేనియాలో యూదులకు నష్టపరిహారమిచ్చి వారలభూములను ప్రభుత్వమువారు వశపరచుకొనుచున్నారు. రుమేనియాసేన సగము అస్లై యుండబడి దేశరక్షణావసరములకు తగినట్లు సంస్కరించబడుచున్నది ప్రభుత్వశాఖలఖర్చులు తగ్గించబడుచున్నవి. రుమేనియాకు జర్మనీ, ఇటలీలతో తప్ప మరేరాజ్యముతోను రాజకీయసంబంధములేదని విదేశాంగమంత్రి స్టురుజా గారు సెప్టెంబరు [illegible] వ తేదినాడు ప్రకటించినారు బాల్కను రాజ్యాలకూటమునుండి రుమేనియా సంబంధము వదలుకొనినది. రుమేనియాలో పూర్వపుపరిపాలనలో ప్రసిద్ధులుగనుండిన ౧౨ మంది అరెస్టుచేయబడినారు. పూర్వము రుమేనియాలో ప్రధానమంత్రియగు జనరల్ [illegible] అర్గెసెనను గారును, యుద్ధ, న్యాయయాన శాఖల మంత్రులును అరెస్టుచేయబడియున్నారు.

రుమేనియాలో ఇటీవల బ్రిటిషువారు కొందరు అరెస్టుచేయబడియుండిరి [illegible] లో ఖైదీలుగానున్న తనవారిని చూచుటకు అక్కడి బ్రిటిషు రాయబారి కార్యాలయాధికారులకు అనుమతియివ్వబడలేదు

ఈఅన్యాయమేమియని లండనులో బ్రిటిషు విదేశాంగమంత్రి హాలిఫాక్సుగారు సెప్టెంబరు [illegible] వ తేదినాడు అక్కడి రుమేనియా రాయబారిని అడిగి, ఆక్షేపించినారు. రుమేనియా ప్రతినిధులును, టర్కీ పతినిధులను, టర్కీలో రెండు క్రొత్త వాణిజ్యపు ఒడంబడికలపై సంతకములుచేయుట సెప్టెంబరు [illegible] వ తేదినాటి [illegible]గినది. ఈఒడంబడికలచే ఆ రెండు దేశాలవ పూర్వము జరుగుచుండిన దానికంటె నాల్గు రెట్లు వ్యాపారముసాగును, టర్కీనుండి బట్టలు [illegible] యుటకు కావలసిన సామగ్రిని తీసుకొని రుమేనియా పెట్రోలు, గ్రాములు [illegible] సమృద్ధిగా టర్కీకి పంపగలదు

హంగరీ రుమేనియాలు

హంగరీసేనలు ట్రాన్సిల్వేనియాను ఆక్రమించుకొనినప్పుడు అక్కడి రుమేనియావారలు చాల దౌర్జన్యములు చేసినట్లు రుమేనియా చేసిన ఆరోపణలకు హంగరీవారి నీంస[illegible] సం[illegible]ధానములో ఆయా రోపణలన్నిటిని విచారింగా అవి నిరాధారములని తేలినట్లు చెప్పబడినది.

నాందేడు ఘోరాలు

నాందేడులో గురుద్వారగోష్టి గోపాల్ రావు హైకోర్టువకీలుగారు ప్రెసిడెంటు[illegible]గా నాందేడు ఘోరాలను [illegible] పంపుచున్నారు

'హైదరాబాదులోని పత్రికలు కొట్లాటనుగురించి తప్పుడువార్తల [illegible]వి సత్యదూరములైయున్నవేమనగా,

[illegible] సెప్టెంబరు శుక్రవారము [illegible] గంటలకు ౧౫౦౦ మంది [illegible]తోను ఖాక్సారులతోను [illegible]తోను సందల్ ఊరేగింపు బజారు సాహుకారివీధిచేరినప్పుడు ఆ కంసాలిషేటిలో క[illegible]ముందు కూర్చుని యుండె ఖాక్సారు ఇట్లు హెచ్చరించె వచ్చేవారివలె యెందుకుగూ అందుపై కంసాలియిట్లనెను రావలసిన అవసరము లేదు''.

లు వానిని చేయిపట్టి తమగు న్నారు అక్కడినుండి [illegible] య్యను పోలీసుఅమీను పిచేసెను ఊరేగింపువారలువేసిరి ఆజేబొటలో బంగ్లాపై తుపాకికాల్తో కిషన్ సింగుఅన తగిలెను బాటలో బాలాజీ బాకే చుట్టివేసుకొని మసీదువద్దను ఒకొ [illegible]

తామెప్పుడైన హై[illegible]

పగటిదోపిడి

హైదరాబాదు అక్టోబరు ౨౮

భోంగీరు తాలూకాలో చేరిన పంచాల అను గ్రామములో ౧౬-౧౦-౪౯ తేది ఆదివారము నాడు చిక్కేపల్లి యాశ్వరయ్య అను వైశ్యుడు ౫౦ గురు మహమ్మదీయులను వెంటబెట్టుకొని ఉదయము ౧౧ గంటలకు నాతిపల్లి రాజయ్య ఇంటికి వచ్చి రాజయ్య యింటిలోకి పోయి చూడగా రాజయ్య యింటివద్ద లేడు. రాజయ్య చిన్నాయనయగు యనుప్రసాద సీతయ్య వుండెను అతనిని దుమ్ముకు కొన్ని కొరడా దెబ్బలు కొట్టి బలవంతముగా గుంజుకొని యింట్లోవున్న స్త్రీలను అనగా రాజయ్య పదినెలల మరదలను భార్యను అత్తను అందరిని యింటనుంచి వెడలగొట్టి రాజయ్య చంటిబిడ్డను తీసుకవచ్చి వాకిటిలో నేలపైపడవేసిరి. ఇంతలో సీతయ్య, రాజయ్యభార్య మొదలగు స్త్రీలు దుకాణంలోకి పారిపోయిరి. యాశ్వరయ్య, రాజయ్యఇంటికి తాళమువేసి తనసహచరులతో రాజయ్యదుకాణం వద్దకిపోయి, అక్కడఅందరినికొట్టి మెహి కపట్టి దుకాణమునుంచి బయటదోలి దుకాణమునకు కూడా తాళము వేసెను. ఇంతలో సీతయ్య స్థానిక పోలీసు నాకేదారు సాహెబువద్దకివచ్చి దరఖాస్తుఇవ్వగా నాకేదారు ఆదేరోజు సాయంత్రము యిబ్రాహింపట్నమునుంచి పంచాలకువచ్చిరి. ఆదివారమురోజు రాత్రి యాశ్వరయ్య తన సహచరులతో ఎన్నియోసార్లు యింట్లను పోయ్యేప్రయత్నముచేసినా రాజయ్యజతిగాండ్లు సీతయ్యా కొంతమంది గ్రామరైతులు సహాయపడి కాపలాకాయగా యెంతో శ్రమచేత ఆరాత్రిగడచెను ఆదివారముఉదయము ౧౧ గంటలకు యాశ్వరయ్యసహచరులయుక్తముగా ఇంటికవచ్చి యింట్లకుదిగినాడు అసమయమున సీతయ్య స్త్రీలు మొదలగువారు అమీనుసాహెబు దగ్గరకుపోయి యాశ్వరయ్య ఇంటిలోకిదిగినాడు ఇల్లంతా దోచుకుంటున్నాడని ఎంతవేడుకున్నా భోజనము చేయలేదనియుయింకోమేమేమియూవుజను చేసి యాశ్వరయ్య రాజయ్యయింట్లనుంచి సామానిస్కానిపోయినతర్వాత అమీనుసాహెబుగారు దయచేసి పంచనామా చేసుకొని చిట్టీలు పెట్టి సర్కిల్ ఇనిస్పెక్టరుసాహెబుగారికి రిపోర్టుచేయగా వారువచ్చి యాశ్వరయ్యను వినాసగులోవుంచి రాజయ్యను సీతయ్యను విచారించగా రాజయ్య యిద్దరు వొదినెలది తనభార్యది మరుదలిది మొదలగు యావత్తుసొమ్ములు నగదు మొత్తము దాదాపు ౭౦ వేయిలఆస్తి తీసుకున్నా

వైమానికులు

హైదరాబాదు, అక్టోబరు ౨౮

విమానాలుగడుపు విద్యను నేర్చుకొని ఉద్యోగం చేయుదలచినవారు రక్షణ మేనేజరైన పాటర్ గారిని స్వయముగా కలుసుకోవలెను. ౧౮ నుండి ౨౮ ఏండ్లలోపలవయసువారును మెడికలుపరీక్ష యినా చేసినవారును పోవలసియుండును.

వీరశైవ తరుణసంఘము

(లింగంపల్లి, హైదరాబాదు దక్కను)

హైదరాబాదు(దక్కను) సెప్టెంబరు ౨౮

వీరశైవతరుణసంఘము, లింగంపల్లి హైదరాబాదుయొక్క సప్తాహాళసభ శ్రీమాన్ పండిత వీరభద్రశర్మగారి అధ్యక్షతలో సికింద్రాబాదులో మల్లయమఠంలో కూడినది. ఈసంఘముయొక్క శాఖ సికింద్రాబాదు పంసను యేర్పరచబడినది.

ఇదేసంఘముయొక్క మహిళాశాఖయగు“అక్కమహాదేవి” మండలము లోకి స్థాపించబడినది. ప్రత్యేకనగరము శ్రీమతి మైనాబాయి గారి అధ్యక్షతలో స్త్రీశిక్షణ, మొదలైన విషయములలో స్త్రీలయొక్క ఉపన్యాసములు జరుగుచున్నవి.

బి- కెంభావి కార్యదర్శి

యుద్ధప్రతికూల ప్రచారపు అరెస్టులు

ఇదివరలో యుద్ధప్రచారముచేసినందుకు ౧౫ మందిని పోలీసువారు సారీలో జేడీలు లేకుండా విడిగాయుంచిరి, అటువంటి కరిలోనుండి ౫గురిని హైదరాబాదు జైలుకును. తక్కినవారిని వరంగల్ సెంట్రల్ జైలుకును తీసుకొనివెళ్లిరి. కాని వారి విచారణ యేమియు జరిగియుండలేదు.

దని తెలిపిరి. ఇట్టిమొకద్దమా పంచాలలోనే జాంచుజరుగుతూవున్నది. ఇట్టిపని గ్రామంలో పోలీసుపటేలు, నాకేదారుసాహెబుగారు పూర్తిలోవుండగ జరిగినందున గ్రామమురైతులు వర్తకులు మొదలగు యావన్మంది భయభీతాహులై అన్న పానములులేక పనిపాటలు మరచివున్నారు. కావున సర్కారువారు తగుచర్య తీసుకోగలరని మనవి,

ప్రకటించబడని వ్రాతలు

ఈక్రిందివిషయాలమనుగూర్చి మాకు వచ్చియున్న వార్తలను, విశేషాలను ప్రకటించుటకు వీలుపడకున్నాము.

౧ ... తాలూకాలో ... సందర్భంగా ... (ఇప్పుడు విశేషమేమియులేదు)

౨ మంజీర్పురాయి పాడుబడ్డ ... ఈపూరు ఏజిల్లా, ఏతాలూకానో తెలుపలేదు,

౩ ఆదిలాబాదు తాలూకాలో గిన్నూరులో శ్రీగజానన్ఉత్సవము (విశేషమేమియులేదు)

౪ పెద్దగోపవరంలో ... సంభాషణ

౫ అలంపూరు తాలూకా జంగ్లాపురంలో ... సమ్మెటుకు తగినబలం లేనివార్త

౬ అత్రాఫుబల్దా జిల్లా షాబాదుతాలూకాలో ముదారుపురం కొత్తప్యాటలో గణపతి ఊరేగింపు, విశేషములేదు.

౭ శ్రీ గాంధీ జన్మదినోత్సవము ఈగీతాలు, పద్యాలు ప్రకటించుటకు వీలులేదు.

౮ కరీంనగరము తాలూకాలో గంగాధర అమీను గారి చర్యలు. వ్రాసినిచ్చినవారిఊరు, ఒప్పు తెలుపలేదు)

౯ ... తాలుసాలార్ జంగు బహదర్ గారి జాగీరులోని కొన్ని ప్రజలమొఱ

౧౦ మాంసనిషేధము

౧౧ మిర్యాలగూడెం తాలూకాలోని చిగుర్తి వార్త (వ్రాతస్పష్టము గాలేదు)

౧౨ శ్రీవీరభద్రనవరాత్రమహోత్సవము

స్థాపితము 1925

దసరాకొరకై కొత్తస్టాకు

వివిధరకములైన కొత్తటోపీలు దసరాకొరకై అమ్మబడినవి, చెస్టర్, ఫర్, మఖ్మల్, గండీ బాల్, లెదర్ఫర్, జరీకిష్మిరీ మొదలైనటోపీలు అనుభవమైనవారిచే తయారు చేయించబడినవి. ఒకసారి మా దుకాణమునకు వచ్చిచూచిన మీకే తెలియును.

వెల చాలా సరసము.

యన్. నరసిములు.

కే. రాజయ్య.

క్యాపు, అండ్ జనరల్ మర్చంటు,

సుల్తాను బజారు, హైదరాబాదు-)దక్కన్).

చెవుడు

శాస్త్రోక్తమైన అద్భుత ఔషధము

మా“బధిరతాహర్” నూనె చెవులకుసంబంధించిన చీముకారుట, కట్టినట్లుండుట, ధ్వనులు, దురద, లోనిపొరలుచెడుట, చెవుడు, పూర్తిగాగాని, కొంతగాని. జలుబు, జ్వరము, క్షయినా అధికముగావాడుటవల్ల నేమగు, మొదలగువాటికి నిశ్చయముగా త్వరలో గుణమిచ్చును. వెయ్యిలమంది దీనినివాడి అద్భుతమైన గుణమును పొందియున్నారు గుణముతేనిచో సొమ్ము వాపసు యివ్వబడును. రు 2/-

ఆరోగ్యసదన్

గుర్గావ్ స్ట్రీట్-బొంబాయి

కలరా!! భయములేదు — కలరా!! భీతిజెందకుడు

కలరాకు దివ్యౌషధము

విక్టర్ డ్రాప్స్ మిమ్ము కాపాడగలదు.

గ్రహణి-అతిసారము-కలరా, రక్తవిరోచనములు కడుపుబ్బరములు, అజీర్ణము, వాంతి, తేపులు, మొదలగువాటిని నివారించును పెండుమూడుమోతాదులు పుచ్చుకొనినచో, వెంటనే గుణమిచ్చును మావిక్టర్ డ్రాప్సు ఒకపరియాయము పయోగించిచో దానియొక్క ఉపయోగము మీకే తెలియగలదు అనేక యోగ్యతాపత్రములు బొందియున్నది,

వెల రూ. ౧-౪-౦ మాత్రమే.

హోల్సేల్ఏజంట్లు:దవాఖాన, విక్టర్ అండుకో.,

సుల్తానుబజారు, హైదరాబాదు (దక్కన్)

ముఖ్యగమనిక

హిందుస్థాన్ మ్యూచుయల్

ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్, మచిలీపట్నం.

అధ్యక్షులు:— డా. పట్టాభి సీతారామయ్యగారు

కంపెనీ పాలసీదారులు అందరూ వారి వాయిదాలను ఈ దిగువ బ్యాంకులలో ఎచ్చట నైనను చెల్లించుచుండ కోరెదము. ఏజంటు, క్లార్కులు ఖాతాకూడ యున్నది.

1 ఇంపీరియల్ బ్యాంకు, హైదరాబాదు.

సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా లిమిటెడ్, సికింద్రాబాదు.

సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా లిమిటెడ్, వరంగల్.

ఆంధ్రబ్యాంకు లిమిటెడ్, ఖమ్మంమెట్టు.

ఈ రాష్ట్రమునందు అన్నిప్రాంతములలోను ఏజంట్లు కావలెను. పూర్తి వివరములు ఈ క్రింది విలాసమునకు వ్రాసి తెలుసుకొన కోరెదము

ప్రతిభావంతులకు ఏజన్సీలకు:

అపూర్వ సదుపాయములు గలవు.

కె. సత్యమూర్తి

నిజాంరాష్ట్ర ఇన్స్పెక్టరు, సికింద్రాబాదు.

సంవత్సరము చందా ౬ రూపాయిలు
ఆరుమాసాలకు ౩ రూపాయిలు
బ్రిటిషిండియాలో సంII చందా ౫-౮-౦ రూపాయలు.
పాతపత్రికలకు వెల ప్రత్యేకము.

గోలకొండ పత్రిక

Golkonda Patrika

The only Popular Paper That reaches The masses In the Dominions — Best Medium for Advertisement

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

Volume 15 | **Hyderabad-Dn.** | **Thursday 3 October 1940** | **Number 43**

రష్యాకు రిబ్బన్‌ట్రాపు ప్రయాణము

(మొదటిపేజీ తరువాయి)

నాడు అతివేగమున రష్యాప్రధానగరమగు మాస్కోకు పోయినారు. ఇపుడు మూడురాజ్యముల ఒడంబడికపై సంతకములు పెట్టబడియున్నవని రిబ్బన్‌ట్రాపుగారు రష్యావిదేశాంగమంత్రిని కోరవచ్చునని చెప్పుకొనుచున్నారు.

చైనా

జపానును సంతృప్తిపరచుటకై బ్రిటిషువారు బర్మారోడ్డును మూసినందుకు జపాను జర్మనీతో చేయుచున్న దిమాచివారా, కాబట్టి బర్మారోడ్డును తెరువవలసినదని సెప్టెంబరు ౨౮వ తేది చైనా అర్థికవ్యవహారశాఖమంత్రియగు వాంగ్ షెహ్‌చూ గారు చెప్పినారు. ఈలోగా చైనాసైనికాధికారులు ఇండోచైనా సరిహద్దుప్రక్క తమరాష్ట్రములోప పాలనాధికారమును సైనికాధికారులకు వశపరచినారు. ఆసరిహద్దు దాటివచ్చువారిని ఖూంక్షా, మాలిపోలవద్ద కఠినముగా పరీక్షించుచున్నారు. చైనాసేనలు ఇండోచైనాలోకి పొయ్యేరా... అవకాశమునకుంచుకొనుటకు తగినకేంద్రముగు నానింగును వచ్చురోడ్డుపై క్వాంటజ్ సముద్రతీరమందున్న ఫాక్‌హేయ్‌ను ఆక్రమించినియున్నవి.

బ్రిటనులో జపానీయులు

బ్రిటనులో ౩౧౦ మంది జపానీయులు సాధ్యమైనంతత్వరలో స్వదేశమునకు పోవలసినదని లండనులో జపానుప్రభుత్వపు రాయబారి కార్యాలయమువారు ఆజ్ఞాపించినారు. జపాను జర్మనీలో ఒడంబడిక చేసుకొన్నదికాబట్టి జపాను బ్రిటనులమైత్రికి భంగముకలుగనున్నదనుపరచినట్టి యాజ్ఞ చేయలేదనియు. బ్రిటనుపై జర్మనులదాడులవల్ల జపానీయుల కష్టములు నానాటికి హెచ్చుచుండుటవలననే ఇట్టియాజ్ఞ చేయబడెననియు శాంతపరచేప్రచారము చేయబడుచున్నది. బ్రిటను నుండి మొదటిసారిగా ౧౫౦-౨౦౦మందిని తీసికొనిపోవుటకై ప్రాంషిసు మారు [illegible] తెప్పించబడుచున్నది.

జపానులో బ్రిటిషువారి అరెస్టులు

జపానులో రహస్యములను కనుగొనిపోవుచున్నారను అనుమానముపై [illegible] జపాను పోలీసులచే అరెస్టుచేయబడిన ౧౧మంది బ్రిటిషువారలపై అనుమానితమైనతప్పు రూఢియనితేల్చి వారలకు శిక్షలు విధించినారు. ఇట్లే మరిముగ్గురు బ్రిటిషువారిపై నేరములు మోపబడినవి. మరిఅయిదుగురివిషయమై పరిశీలనచేయుచున్నారు.

బ్రిటిషు విమానముపై జపానీయుల కాల్పు

సెప్టెంబరు ౨౭వ తేదినాడు హాంగ్‌కాంగ్‌లో బ్రిటిషువారి ప్రదేశముపై ఒక బ్రిటిషు యుద్ధవిమానము ఎగురుచుండగా జపానువారు దానిపై కాల్పుచేసిరి. కాని ఆబ్రిటిషువిమానము పాడుకాలేదు.

జపానుకు చైనా సమాధానము

చైనాప్రభుత్వమువారు ఆత్మరక్షణార్థమై తమసేనలను ఇండోచైనాలోకి పంపుటకు నిశ్చయించినారు.

జపానుకు అమెరికా జవాబు

అమెరికా ప్రభుత్వమువారు బ్రిటిషువారికి అన్నివిధములైన యుద్ధసామగ్రినిపంపించి తోడ్పడుటకు తలపెట్టియున్నట్లును, జపాను దూరప్రాచ్యములో అమెరికావారిహక్కులను [illegible] భంగపరచినందుకు అమెరికావారు ఆ సమస్యలను శాంతముగ [illegible] [illegible] అవసరమైనచో అన్నిటినీ [illegible] సైనికముగకూడ [illegible] అమెరికా ఆర్థిక్‌సెక్రెటరీ సెనేటర్ [illegible] సెప్టెంబరు [illegible] [illegible]

సిమ్లానుండి మహాత్ముని ప్రయాణము

సిమ్లా, సెప్టెంబరు ౩౦

గాంధీమహాత్ముడు నేడు మధ్యాహ్నము ౧౨-౩౦ని లకు తమబసనుండి వార్ధాకు ప్రయాణమైపోయిరి. మహాత్ముడు నేడుమధ్యాహ్నము ౧౨ గంటలకు తమమౌనదీక్షను విరమించిరి.

మహాత్ముని నేటిరెండవసంభాషణ ౧౧-౧౫ నిమిషములు పట్టెను. సాయంత్రం ౮ గంII ౩౦ నిII లకు ముగిసెను.

మహాత్ముడు, సాయంత్రం ౫ గంటలకు మౌనముతో తిరిగి నడచివచ్చిరి.

వెంటనే పత్రికావిలేఖరులు ఆ నేపథ్యమహాత్ముని సమీపించి, జరిగినవిషయములగురించి ఏమైన తెలిపెదరాయని ప్రశ్నింపగా, నవ్వుచు "కొంచెమువేచియుండు"అని ప్రత్యుత్తరమొసగిరి.

మహాత్ముడు మేడమీదకు తిరిగివచ్చినపిదప, రాజప్రతినిధిభవనమునుండి మహాత్మునకు రెండు జాబులను తెచ్చిఇచ్చిరి: రెండవజాబు మొదటిదానికర్వాత ౪౫ నిIIలకు వచ్చెను.

పిమ్మట శోరేపనిమీద సిమ్లగరమునకు వచ్చియున్న సర్ సికిందర్ హయాత్‌ఖాను మహాత్మునితో కొంతసేపు సంభాషించిరి.

భగవంతుని దివ్యజ్యోతియే మనకు మార్గదర్శి

మహాత్ముడు సిమ్లానుండి బయలుదేరుటకు పూర్వము పత్రికావిలేఖరులు కొందరువారిని సమీపించి, "ఇకమీదనవలంబింపవలసిన కార్యక్రమమేమి"అనిప్రశ్నించిరి,

మహాత్ముడు నవ్వుచు "భగవంతునికే తెలియవలెను" అని తరువాత కొంతసేపు ఆలోచనానిమగ్నుడైయుండి "భగవంతుని దివ్యజ్యోతియే మనకుమార్గదర్శి" అనిపల్కెను,

మరియొకప్రశ్నకు సమాధానమొసంగుచు, కొలదిరోజులలోనే, [illegible] కార్యవర్గము సమావేశమగును. అని మహాత్ముడు తెలిపెను.

---

౯. ఈమాటలుగతినినట్లు అప్పుడే అమెరికావారు బ్రిటిషువారికి [illegible] ఓడలలో మొదటి [illegible] బ్రిటిషురేవులో [illegible] ౨౨వ తేదినాడు చేరెను. ఈ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] అమెరికా [illegible] విమానాలు [illegible] [illegible] ౨౭వ తేదినాడు [illegible] గారిచేతు [illegible] [illegible] [illegible] మందుగుండు [illegible] [illegible]

బ్రిటిషు [illegible]

[illegible]

వైస్రాయి మహాత్ముల సంభాషణ

(మొదటిపేజీ తరువాయి)

గ్రేటుబ్రిటను యుద్ధములో పాల్గొనుటకు భారతీయమంత్రులు, ఇండియాఆంతరంగిక స్వాయత్తముగ యుద్ధప్రయత్నములందు పాల్గొనుటకు తోడ్పడుచున్నదని మీరును, ఇండియామంత్రియు ప్రకటించి యున్నందున ఇండియాలో అత్యధిక సంఖ్యాకులు ఇందు ప్రసక్తి లేదని స్పష్టపరచు అవసరము. నాజీతత్వమున కు ఇండియాను పాలించుచున్న బ్రిటిషువారి నిరంకుశాధికారమునకును వ్యత్యాసము వారికి కనబడలేదు. ఇండియాయొక్క ప్రత్యేక పరిస్థితుల ననుసరించి ఓసంగవలసియుండిన స్వేచ్ఛనొసంగి యుండినచో. ఒచ్చికముగా రాదలచిన నిధులునే ఇండియానుండి వచ్చుచున్నవని బ్రిటిషుప్రభుత్వమువారు చెప్పుకొనుటకు వీలుండెడిది. యుద్ధముకావలెనను నారును, యుద్ధం కూడదనువారును ఒకేస్థాయిలోనుండి, ఉభయులు నిర్బంధరహితము గాపనిచేయగల్గియుందురు.

మీలేఖలో కడపటిపేరాయందు సూచించిన విషయమునుగూర్చి నేనుచెప్పునదేమనగా నేను బ్రిటిషుప్రభుత్వమునకు చిక్కులను కల్పించరాదని తలంచితిని. కాని బ్రిటిషువారికి చిక్కులను కల్పింపకుండుటకై స్వాతంత్ర్యమును గూడ త్యజించి ఆత్మవినాశనము నొనర్చుకొనుట నా యుద్దేశముకాదు. దీనితాత్పర్యమేమనగా జాతీయమానాంధికారములకు సంబంధించిన యుద్యమము లన్నిటిని నిలిపివేయుట నాయుద్దేశ్యముకాదు. భారతదేశమును శాంతిఖిలాషగల దేశముగ చేయుటయే జాతీయోద్యమముయొక్క సంకల్పము. ఇట్టిభారతదేశము యుద్ధములో పాల్గొనుటవల్ల ఎవరకిని అనగా ఇంగ్లండునకుగూడ మేలొనరూపుజాలదు. భారతదేశము తనయభిప్రాయ ప్రకారముగా వర్తించుటకు స్వేచ్ఛయొసంగబడినయెడల అనగా వాక్స్వాతంత్ర్యము కలిగియున్నయెడల బ్రిటిషువారికి అన్నియును అనుకూలించునట్లు భారతదేశము పరిస్థితులను మార్చగలిగియుండెడిది బ్రిటిషువారికి లభించెడుసేవలు ప్రస్తుతులవల్ల గౌరవబలమువల్ల నిజమైనస్వాతంత్ర్యము లభించియుండెడిది, ఇప్పటికిని కాంగ్రెసువారు బ్రిటిషుప్రభుత్వమునకు యీయుద్ధప్రయత్నములలో ప్రతిబంధకములను కల్పించుటకు ఉద్దేశింపుటలేదనియు కేవలము శాంతివాక్స్వాతంత్ర్యము వలసియున్నది. కాని యీపోరాటములో కాంగ్రెసు సర్వశక్తిమంతుడయిన గొప్ప పరమాత్మశక్తిని భావించి, కాంగ్రెసుమహాసభ ఈప్రపంచ సంక్షోభ సమయములో తన మూలసిద్ధాంతమును విడనాడుకొనుట అసంభవము. కాంగ్రెసు నేటికి అంటిపెట్టుకొనవలసిన కాలము వచ్చినయెడల. యీమహాసభ తనమూలసిద్ధాంతము నే లోకమునకు మరొకమారు వెల్లడిచేయుచు ఆత్మత్యాగము నొనర్పగలదు. వాక్స్వాతంత్ర్యము ఒక్కవిషయములో మనకుఁ భయములేను [illegible] [illegible] [illegible] కాంగ్రెసువారలు [illegible] ప్రభుత్వమువారుగూడ [illegible] [illegible]

[illegible] [illegible] [illegible]

[illegible] [illegible]

[illegible] [illegible] [illegible]

[illegible]

భవదీయుడు,
(సం) ఎమ్. కె. గాంధి

వైస్రాయిసూచనను ముస్లింలీగు నిరాకరించుట

కేంద్రప్రభుత్వంలో నిజమైన అధికారమీయని సూచనయనుట

క్రొత్తఢిల్లీ, సెప్టెంబరు ౨౮

గవర్నర్ జనరల్‌గారి కార్యనిర్వాహకవర్గములో ముస్లింలీగు ప్రతినిధులను ఇద్దరిని చేర్చుకొనుటకు వైస్రాయి గారిసూచన కేంద్రప్రభుత్వములో నిజమైన అధికారమేమియు యివ్వనందుకారణముచే, దానిని ముస్లింలీగు అంగీకరింపజాలదని విచారపడుచున్నదని ఒకతీర్మానమును అఖిలభారత ముస్లింలీగు కార్యవర్గము మూడు గంటల చర్చతరువాత ఏకగ్రీవముగా ఆమోదించినది.

అఖిలభారత ముస్లింలీగు కార్యవర్గము నేటి దినము రెండుగంటలసేపు సమావేశమైజరిపి మధ్యాహ్నం ౧౨ గంటలకు సభచాలించినది,

సమావేశములో మొట్టమొదట జనాబ్ జిన్నాగారు తాము సెప్టెంబరు ౨౬వ తారీఖున వైస్రాయి గారితో జరిపినసంభాషణ ఫలితమును సభవారికి తెలియజేసిరి.

వైస్రాయిగారి కడపటిసూచనపై ఒకతీర్మానమును తయారుచేయుటకు ముస్లింలీగు కార్యవర్గము అయిదుగురుసభ్యులతో కూడిన ఒక ఉపసంఘమునియమించినది. ఈఉపసంఘములో జనాబ్ సర్ సికిందరు హయాతుఖాను. ఖలీకుజ్జమాను, నవాబు మహమ్మదు ఇస్మాయిల్‌ఖాను, నవాబుజాదా లియాఖతు ఆలీఖాను గార్లతో నుండిరి. ఉపసంఘము రెండుగంటలసేపు ఆలోచించి చిత్తుతీర్మానము తయారుచేసి సాయంకాలము ౫గంటలకు కార్యవర్గమునకు అందజేసెను ఈ చిత్తుతీర్మానమును కార్యవర్గము మూడుగంటలసేపు చర్చించెను. సభముగిసినపిమ్మట లీగుకార్యదర్శి నవాబుజాదా లియాఖతాలీఖానుగారు పత్రికావిలేఖరులతో తీర్మానమును కార్యవర్గము ఏకగ్రీవముగా ఆమోదించినదని తెలియజేసిరి.

పూర్తితీర్మానము

అఖిలభారత ముస్లింలీగు కార్యవర్గము ఆమోదించిన తీర్మానము పూర్తిగాయిట్లున్నది:

"గవర్నరుజనరలు కార్యవర్గము విస్తరణవిషయమై ముస్లింలీగుకు ప్రత్యేకముగా సూచనచేయుచు వైస్రాయి గారు ౧౯౪౦ ఆగస్టు ౧౪వ తేదీన శ్రీ జిన్నాగారికి పంపినలేఖను, అఖిలభారతముస్లింలీగు కార్యవర్గము ౧౯౪౦ సెప్టెంబరు ౨వ తారీఖున [illegible] పరిశీలించినది. [illegible] వైస్రాయి గారి యీవిషయమును [illegible] [illegible] [illegible] తనతీర్మానములలో [illegible] వైస్రాయి గారినుండి [illegible] [illegible] [illegible] [illegible]

ఈతీర్మానమును వైస్రాయిగారికి [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ముస్లింలీగు కార్యవర్గము [illegible] [illegible] ప్రభుత్వము [illegible] [illegible] వైస్రాయి గారి ప్రస్తుతసూచనను అంగీకరింపజాలనందుకు విచారపడుచున్నది.

౧ గవర్నరుజనరల్‌గారి కార్యవర్గవిస్తరణలో ముస్లింలీగుప్రతినిధులను ఇద్దరినిమాత్రమే చేర్చుకొనుటకు సూచన కేంద్రప్రభుత్వములో నిజమైన అధికారమునివ్వదు. ఈకౌన్సిలులో సభ్యుల మొత్తముసంఖ్యగాని. క్రొత్తగాచేర్చుకొను సభ్యులసంఖ్యగాని ఇంతవరకు నిర్ణయముకాలేదు.

౨ ఇకముందెప్పుడయినను, ఏయితరపార్టీయైనను యుద్ధములో సహాయపడుటకు నిశ్చయించిన, అప్పుడుఆపార్టీకి ఎగ్జిక్యూటివుకౌన్సిలులో స్థానమివ్వుటకు ప్రభుత్వము ఒప్పుకొనుచున్నదో అప్పుడుసభ్యత్వములో క్రొత్తమార్పులు జరుగవచ్చును కనుక, అట్టిపరిస్థితిఉదయించినప్పుడు ముస్లింలీగు ప్రాతినిధ్యము ఎట్లుండునో నిర్ణయించబడలేదు.

౩ రాష్ట్రముల పరిపాలనవిషయములో ౧౯౩౫వ సంII ఇండియారాజ్యాంగచట్టము ౯౩ సెక్షను క్రింద గవర్నరులు ప్రభుత్వాన్ని నడుపుచున్నట్టి రాష్ట్రములలో అనధికార అడ్వైజర్లను నియమించుటకు ప్రభుత్వమువారు ఇంతవరకు ఉద్దేశించుటలేదు. ఈరాష్ట్రపరిపాలనలో ముస్లింలీగు ప్రతినిధులకు అధికారముండునేకాని ముసల్మానులు మనస్ఫూర్తిగా సహకారము చేయుటకు సాధ్యపడదని ముస్లింలీగుకార్యవర్గము భావించుచున్నది.

౪ యుద్ధసలహాసంఘము ఇంకను స్వరూపమునొందలేదు. బహుశా ౨౦ మందిసభ్యులతో కూడియుండుననియు గవర్నరుజనరలుగారి కార్యవర్గవిస్తరణ పూర్తిఅయినతరువాత యీ సలహాసంఘాన్ని ఏర్పాటు చేయువిషయమై, ఆలోచింపబడుననియు, చెప్పుటతప్ప అంతకంటె ఎక్కువగా దీనివిషయమై అనగా ఈసంఘముఏర్పాటు. సభ్యులువిధులు మొదలైన విషయములపై ఇంతవరకు ఏమియు తెలియుటలేదు.

౫ సెప్టెంబరు ౨వ తేది తీర్మానములో లేవదీసినఅంశాలలో ఒక్కసభ్యుని విషయములో మాత్రమే తృప్తికరమైన జవాబువచ్చినది

ఆఫ్రికాలో యుద్ధము

ఆఫ్రికాలో ఇటలీకిని బ్రిటనుకును జరుగుచున్నయుద్ధములో సెప్టెంబరు ౨౬వ తేదినుండి ౩౦వ తేదివరకు వచ్చినవార్తలలో గొప్పమేమియులేవు. ఈజిప్టులో ఇటలీసేనలు సోలంకును సిద్ధబారానికిని మధ్యనిలిచి అక్కడినుండి ముందుకు సాగుటకై అవసరమగుసామగ్రిని చేర్చుకొనుచున్నవి. ౨౬వ తేది సోలంపై బ్రిటిషువిమానాలు దాడులు జరిపినవి. ౨౫వ తేది [illegible] ప్రజలపైనకీనఆఫ్రికాప్రభుత్వంవిమానాలు బాంబులువేసినవి. ౨౭వ తేది బ్రిటిషువిమానాలు [illegible] పై బాంబులువేసిన తిరిగివచ్చునపుడు ఇటలీ విమానాలువచ్చి తాకినవి. అందులో ఒక బ్రిటిషువిమానము ఒక ఇటలీవిమానమును క్రిందకూలెను. ఈ రోజు [illegible] లూకావిమానాశ్రయముపై ఇటాలియను విమానములు బాంబులువేసి నష్టముకలిగించెను. రెండు ఇటలీవిమానాలు క్రిందకూల్చబడెను. [illegible] ఇటలీవిమానాలు [illegible] ౨౮వ తేదినాడు పశ్చిమయెడారిలో ఇటలీవారిసేనల లారీలపైనను, [illegible] డెర్నా విమానాశ్రయంపైనను బ్రిటిషువిమానాలు బాంబులువేసెను.
